విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

మంగళవారం 06 మే 2025 8 పేజీలు

కష్టజీవులకు అండ ఎర్రజెండా

- దేశ అభివృద్ధిలో కీలక పాత్ర
- పోరాటాల ద్వారానే పలు చట్టాల సాధన
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య
- పేర్నమిట్టలో ఘనంగా మే డే వేడుకలు
- ఆకట్టుకున్న కోలాటం, కళారూపాలు

విశాలాంధ్ర -ఒంగోలు : కష్టజీవులకు ఎల్లవేళలా అండగా ఉండేది ఎర్ర జెండానేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్ట గ్రామంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళీలు మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు నల్లూరి మురళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సీపీఐది కీలక పాత్ర అన్నారు. చట్టసభలలో వామపక్ష ప్రతినిధుల పరాతినిధ్యం లేని లోటును, వామపక్ష పార్టీలతో పాటు, దేశంలోని పేదలు, ఇతర పార్టీల నాయకులు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారన్నారు. దేశంలో ఉపాధి హామీ పథకం, ఎనిమిది గంటల పని విధానం వంటి అనేక పేదల రక్షణ చట్టాలు ఎర్రజెండా పోరాటాల ద్వారానే సాధించుకున్నామన్నారు. పేదల సమస్యలకు ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక సరళాదేవి నగర్ నుండి మహిళల కోలాటం, డీజేలతో నిర్వహించిన ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. ఏపీ ప్రజానాట్యమండలి కళాకారుల అభ్యుదయ గీతాలు నేటి దేశ రాష్ట్ర పరిస్థితులను కళ్లకు కట్టినట్టుగా మిగతా 2లో ...

విద్యుత్ కొనుగోళ్లపై జగన్‌ది అసత్య ప్రచారం

- ప్రజా అవసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు
- పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రాభివృద్ధి
- యాక్సిస్‌తో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఖజానాకు పన్నుల లబ్ధి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ. 2.49కు మాత్రమే కొనుగోలు చేశామని జగన్ అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ విద్యుత్‌ను దాదాపు రూ. 5 కంటే ఎక్కువ ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. యాక్సిస్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై వైసీపీ నాయకులు సత్య దూరమైన మాటలు చెప్తున్నారని మంత్రి వివరించారు. యాక్సిస్‌తో చేసుకున్న ఒప్పందం వందకు వంద శాతం సక్రమమే అని పేర్కొన్నారు. యాక్సిస్ రాష్ట్రంలో మిగతా 2లో ...

దొంగల ముఠా అరెస్టు

- రూ.85లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బంది
- అభినందించిన ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర- ఒంగోలు : పగటిపూట ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతూ, ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే దొంగల ముఠాను ప్రకాశం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు తాలూకు వివరాలను ఎస్పీ దామోదర్ వివరించారు. కడప జిల్లాకు చెందిన చీంపర్తి ఫక్రుద్దీన్, గాండ్ల లతీఫ్ భాష, చీంపర్తి మహబూబ్ పీరాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి సుమారు 924.33గ్రాముల బంగారు ఆభరణాలు, 3.80 కేజీల వెండి వస్తువులు, 6.190 కిలోల గంజాయి, టాటా మంజ కారులను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వీటి విలువ సుమారు రూ. 85 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసు వివరాల్లోకి పోతే గత నెల 14వ తేదీన జిల్లాలోని పొదిలి టౌన్‌లో బేరం మిగతా 2లో ...

రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన

- అమరావతికే కూటమి ప్రభుత్వ పాలన పరిమితం
- ప్రతినెల కొత్త పథకంలా పింఛన్ల పంపిణీ
- ప్రకటనలకే పరిమితమైన సంపద సృష్టి
- కూటమిపాలనలో పంటలకు గిట్టుబాటు ధర ఎక్కడ.?
- వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోము
- త్వరలో గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కమిటీల ఏర్పాటు
- వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర -ఒంగోలు : రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతుందని వైసీపీ జిల్లా రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు కేవలం అమరావతి అభివృద్ధికి పరిమితమై పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు లేక, వాతావరణం అనుకూలించక నానా ఇబ్బందులు పడుతుంటే రాష్ట్రంలో పట్టించుకునే నాధుడే కులువయ్యారన్నారు. రైతులకు అండగా వైసీపీ నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. అమరావతిలో భూములు దోచుకుని కొడుక్కి, మనవడికి సంపద సృష్టి చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ. 300 కోట్లు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతుల్ని ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రతి నెల కొత్త పథకంలా చంద్రబాబు నాయుడు పింఛన్లను పంపిణీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ కార్యకర్తలకు ఎటువంటివి పనులు చేయవద్దని చంద్రబాబు నాయుడు పేర్కొనటం దుర్మార్గమన్నారు. వైసీపీ కార్యకర్తలను తప్పుడు కేసులలో ఇరికించి, వేధించడమే లక్ష్యంగా రాష్ట్రంలో పోలీసులు పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పని చేయడం కాదని, ప్రజల పక్షాన పని చేయమని పోలీసులకు ఆయన మిగతా 2లో ...

రామకృష్ణకు 'సింగరకొండ' శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : వియత్నం పర్యటన ముగించుకొని స్వదేశం వచ్చిన నేపథ్యంలో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణకు సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని విశాలాంధ్ర కార్యాలయంలో సోమవారం రామకృష్ణ స్వదేశీ ఆగమన వేడుకల్లో సింగర్ కొండ పాల్గొన్నారు. వియత్నాంలోని హోచిమిన్ సిటీలో జరిగిన పునరేకీకరణ 50వ వార్షికోత్సవాల్లో సీపీఐ ప్రతినిధిగా ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొన్నారు. వివిధ దేశాల నుంచి సుమారు 13 వేల మంది ప్రతినిధులతో కలసి ఈ వేడుకల్లో రామకృష్ణ పాల్గొన్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గం తరపున సింగరకొండ శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన 'దామచర్ల'

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు శ్రీకారం చుట్టారు. స్థానిక రాంనగర్‌లో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి నిమిత్తం రూ.60 లక్షలతో పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే 16వ డివిజన్‌లో ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పలువురు ప్రభుత్వ అధికారులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో జిల్లాలో ఇద్దరు మృతి

కలెక్టర్ జె.వెంకట మురళి వెల్లడి

విశాలాంధ్ర - బాపట్ల : ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షం, పిడుగుపాటుతో బాపట్ల జిల్లాలో ఇద్దరు మృతి చెందారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అకాల వర్షం తెచ్చిన నష్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మరో రెండు రోజులు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం చెప్పారు. అధికారుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఏర్పడే విపత్తుల సమయాన్ని పరిగణనలోకి తీసుకుని అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రాణ నష్టాన్ని పూర్తిగా అరికట్టడానికే ప్రవేశపెట్టిన వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అకాల వర్షం ధాటికి జిల్లాలో ఆరు పశువులు మృతి చెందాయని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి సీఎంకు వివరించారు. కేవలం మూడు మండలాల్లో మాత్రమే 77 ఎం.ఎం వర్షపాతం నమోయ్యిందని,మిగిలిన ప్రాంతాలలో వర్షం పడలేదన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన చేయాలని తహసిల్దార్లను ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్,అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణలు గుర్తించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో సాగునీటి చెరువులను ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు, తాగునీటి చెరువులు ఆక్రమణల గురౌతున్నట్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అర్జీలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. జిల్లాలో సాగునీటి తాగునీటి చెరువులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సర్వే శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టి గ్రామ పెద్దల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. చెరువులకు హద్దులు నిర్ణయించిన తర్వాత బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ముగిసినందున రైతుల నుండి నీటి పన్ను వసూలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నీటి పన్ను వారం రోజుల్లో నూరు శాతం వసూలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణశాఖ ద్వారా గృహాలు నిర్మించుకునే లబ్దిదారులకు పొజిషన్ సర్టిఫికెట్,కులము, ఆదాయము సర్టిఫికెట్లను తహసీల్దార్లు,వెంటనే ఇవ్వాలని ఆయన చెప్పారు. జిల్లాలో పి4 పథకాన్ని అమలు చేయడానికి ప్రతి మండలానికి 200 మంది మార్గ దర్శకులను ఎంపిక చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. మున్సిపాలిటీల్లో 500 వంతున ఎంపిక చేయాలని ఆయన సూచించారు.

గ్రీవెన్స్ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం సమీపంలో సోమవారం తహసీల్దార్ వి.పుల్లారావు అధ్యక్షతన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యల మీద మొత్తం 222 అర్జీలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో పరిశీలించి వెంటనే కొన్నిటిని పరిష్కరించారు. మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రజలు వివిధ సమస్యలపై ఇచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖ అధికారులకు వీటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారు, రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు పెట్టుబడులు చూసి ఓర్వలేక వైసీపీ విషం చిమ్ముతుందని, అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వెంటనే నిధులు ఏర్పాటు చేసి ఆశ్రమ పాఠశాల త్వరగా పూర్తిచేసి రాబోయే విద్యా సంవత్సరానికి తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, కర్ల కోటిరెడ్డి, గుమ్మళ్ళ వెంకట్రావు, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, అను మోలు సుధాకర్, అనుమోలు రాజా రమేష్, పల్లపోతు వెంకట్రావు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, మన్యం రమణయ్య, మధుబాబు, సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, నాగిరెడ్డి బాలకృష్ణారెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

కష్టజీవులకు అండ ఎర్రజెండా

(మొదటిపేజీ తరువాయి)

చూపాయి. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ, సిపిఐ ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీ రామ్ శ్రీనివాసులు, ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు సుభాన్ నాయుడు, సిపిఐ సంతనూతలపాడు మండల కార్యదర్శి ముత్తని అంజయ్య, పైడి రమేష్, కైలా అజయ్, ఇస్తర్ల నరసింహ, పెరికల శేషయ్య, మధు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శాంతినగర్, సరళ దేవినగర్, పేర్నమిట్ట ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

నాశర రెడ్డి ఇంట్లో గుర్తు తెలియని దొంగలు 27 సవర్ల బంగారం, రెండు కిలోల వెండి వస్తువులను దొంగిలించగా అప్రమత్తమైన పొదిలి సీఐ ఆధ్వర్యంలో పోలీసులు వివిధ టీములుగా ఏర్పడి సీసీ కెమెరాల ద్వారా ముద్దాయిలు హోలులో పొదిలి నుండి చిన్నారి కట్ల జంక్షన్ మీదుగా బేస్తవారిపేట, కొమరోలు, పోరుమామిళ్ల, మైదుకూరు మీదుగా పొద్దుటూరు వైపు వెళ్ళినట్టు పోలీసులు గుర్తించారన్నారు. వెంటనే కేసు తాలూకు వివరాలను కడప ఎస్పీకి తెలియజేయగా పొద్దుటూరు రూరల్ పోలీస్ సిబ్బంది కార్లు పట్టుకునేందుకు ప్రయత్నించాలన్నారు. దీంతో నిందితులు పోలీస్ జీపును ఢీ కొట్టి చోరీ సొత్తుతో పరారయ్యారన్నారు. అయితే ఆదివారం పొదిలిలో ఎస్ వి కె పి కాలేజ్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా టాటా మంజ కార్లో వస్తున్న ముద్దాయిలు కారును ఆపకుండా పారిపోయే క్రమంలో చెట్టును ఢీ కొట్టుకోవడం జరిగిందన్నారు. పొదిలి సీఐ ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి నుండి 6 కిలోల గంజాయితో పాటు పలు ప్రాంతాలలో చోరీ చేసిన నగలు నగదు వివరాలను తెలిపారన్నారు. వారి నుండి రూ. 86 లక్షల విలువైన రికవరీ చేశారన్నారు. ముద్దాయిలు గతంలో ఎర్రచందనం అక్రమ పలు జిల్లాలలో చోరీకి పాల్పడినట్లు పోలీస్ విచారణలో తెలిపారు అన్నారు. చోరీ కేసులు 21, ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు 74, ప్రస్తుతం చోరీ కేసులు 16 మొత్తం 111 కేసులు ముద్దాయిలపై నమోదయి ఉన్నట్లు తెలిపారు. కేసు చేతనలో ప్రతిభ కనబరిచిన దర్శి డీఎస్పి లక్ష్మీనారాయణ, పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, పొదిలి, పడకల మెట్ట పోలీస్ సిబ్బందిని ఎస్పీ దామోదర్ అభినందించి ప్రశంస పత్రాలను అందజేయడంతో పాటు రివార్డులను కూడా ప్రకటించారు.

రెడ్ బుక్ పాలన

(మొదటిపేజీ తరువాయి)

హితవు పలికారు. కార్యకర్తలను వేధిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎటువంటి పోరాటానికైనా కార్యకర్తల పక్షాన తామసిద్ధమని పేర్కొన్నారు. దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అభినందించారు. గ్రామీణ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో పనిచేసేందుకు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దర్శి లో పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చాక తమ పార్టీ కార్యకర్తలను వేధించిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తాము కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా కమిటీలు ఏర్పాటులో ముందంజలో ఉండి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తామని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, మాజీ మంత్రి మేరుగా నాగార్జున, వైసిపి జిల్లా పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ గద్దాల నారాయణ, ఒంగోలు నియోజక వర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు పాల్గొన్నారు.

జగన్‌ది అసత్య ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రభుత్వానికి పన్నుల రూపేణా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. స్వలాభం కోసం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలకు, ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసుకునే ఒప్పందాలకు చాలా తేడా ఉందని మంత్రి స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. అవినీతిలో మునిగి తేలిన జగన్‌కు కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి కూడా వక్రంగానే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. సెకీ కేవలం సోలార్ ఎనర్జీ మాత్రమేనని మంత్రి గొట్టిపాటి తెలిపారు.యాక్సిస్ కంపెనీ సోలార్,విండ్‌తో పాటు బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులను కూడా నిర్వహిస్తుందని,దీని ద్వారా ప్రజావసరాలు,విద్యుత్ వినియోగం మేరకు అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్రానికి అన్ని విధాలా లబ్ధి కలిగే యాక్సిస్ విద్యుత్ ఒప్పందాలపై జగన్ మోహన్ రెడ్డి ఇకనైనా విష ప్రచారాలు ఆపాలన్నారు.వైసీపీ ప్రభుత్వ అనైతిక విద్యుత్ ఒప్పందాలతో అత్యధిక విద్యుత్ వినియోగం (పీక్ అవర్స్) జరిగే సమయంలో ప్రస్తుతం యూనిట్‌కు రూ.8 నుంచి 10 వరకు వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇటువంటి సమస్యలను అధిగమించేందుకు సోలార్,విండ్,బ్యాటరీ స్టోరేజీతో చేస్తున్న తొలి ప్రాజెక్టును త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

మే 20న సమ్మె జయప్రదం చేయండి

ఏఐటీయూసీ, సీఐటీయూ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల సన్నాహక సమావేశం సోమవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు అందె నాసరయ్య, ఎస్‌కె కాసింలు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చలేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలుకై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారత దేశంలోని యావత్ కార్మికవర్గం మే 20వతేదీన సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా రూ 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలు కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరుగుతున్నాయని, ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన తర్వాత కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ అండ్ ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని విమర్శించారు. చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్ని కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభలకోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై, కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మే 20 సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తంలేకుండా భారీగా పాల్గొనడం ద్వారా కార్మిక వ్యతిరేక కోడ్లను తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. యాజమాన్యాలకు, అధికారులకు సమ్మె నోటీసులు అందించాలని, సమ్మె జయప్రదం కోసం అన్ని మండలాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఈ సందర్భంగా సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె ఎం రఫీ టౌన్ అధ్యక్షుడు కే. సుబ్బరాయుడు, మండల నాయకులు నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కృష్ణ కిషోర్

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని స్టేట్ బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన కొమరోలు పంచాయతీ కార్యకర్తల సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని, వారి కృషితో గతంలో అనేక దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని రోడ్లకు నేడు మహర్దశ వచ్చిందని, అదే విధంగా ఆరోగ్యం బాగాలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందచేస్తున్నామని, బీసీ కార్పొరేషన్ లోన్లు, కుట్టు మిషన్లు, అర్హులైన పేదలకు పక్కా గృహాలు, వ్యవసాయదారులకు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు ప్రతి నెల ఒకటవ తేదీనే పెంచిన పెన్షన్లు అందచేస్తున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, మరియు కొమరోలు పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన 'ముత్తుముల'

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని జేసీ అగ్రహారం గ్రామంలో శ్రీ పట్టాభిరామ స్వామి వారి ఆలయ 9వ వార్షికోత్సవంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఏడుకొండలకు బాల్య మిత్రుల సన్మానం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని కంబాలదిన్నె ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ గద్దె ఏడుకొండలు ప్రకాశం జిల్లా ఆయుర్వేద డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. సోమవారం డాక్టర్ గద్దె ఏడుకొండలు స్వగృహం నందు బాల్యమిత్రులు మర్యాదపూర్వకముగా కలిసి శాలవ తో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమడుగు బాబు, కాజా మొయిద్దీన్, గౌస్, మేడబల్లి ముసలయ్య, పాలపర్తి రమణయ్య, భయ్యా మాలాద్రి, వాయినేని మాల్యాద్రి, జి.నరసింహ, హజరత్, రాగిపాటి రమేష్, కోటా రమేష్, యోగేశ్వర్ రెడ్డి, కురువేటి బాలసుబ్రమణ్యం, కొత్తూరి లక్ష్మణరావు, రాచూరి శ్రీనివాసులు, టీచర్ వెంకటేశ్వర్లు, ముప్పసాని కిషోర్ శు భాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పిసీపల్లి : పీసీపల్లి ప్రధాన కూడలిలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ సిహెచ్ ఉష ప్రారంభించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కోమటిగుంట్ల వీరయ్య పెదచెర్లోపల్లి నీటి సంఘం అధ్యక్షులు వేమూరి పెద్దన్న మండల ఉపాధ్యక్షులు గోపిరెడ్డి నరసింహారెడ్డి రేషన్ షాప్ డీలర్లు జోసఫ్ తిరుపతయ్య మాల కొండారెడ్డి అంకయ్య బద్ధిపూడి యద్రేజర్ రమణయ్య వేమూరి చిన్న మాలకొండయ్య మలినేని వెంకటేశ్వర్లు పులి ప్రతాప్ వేముల వెంకటసుబ్బయ్య శ్రీనివాసులు బ్రాందీ షాప్ రామకృష్ణారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు సత్తిరెడ్డి సురేష్ కంచర్ల వెంకయ్య చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పటిష్టతకు గ్రామ కమిటీలు కృషి చేయాలి

తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు గ్రామ కమిటీ అధ్యక్షులు దాని అనుబంధ కమిటీల సభ్యులు కృషి చేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొనకనమిట్ల, మండలంలోని సిద్దవరం గ్రామాల్లో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులను ఎంపిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభుత్వము ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకుపోయి గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు మాట్లాడుతూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ

కన్వీనర్ తాసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, తెలుగు యువత నాయకులు పెరికేసుకుదేవ్, బూన్ మువ్వా కాటమరాజు నాయకులు వేంపాటి శ్రీకాంత్ రెడ్డి ,ముక్కాల శ్రీనివాసులు రెడ్డి, బుర్రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి నిశినం దేవిడ్ ఉడుముల శివయ్య కిలారు బొంతయ్య వల్లూరు బ్రహ్మయ్య, ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి అన్నారు. విద్యార్థులకు ఫ్రీడమ్ ఫైటర్స్, అబ్దుల్ కలాం, మదర్ థెరిసాల గొప్పతనాన్ని గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో కథలు చదివించడం, వినిపించడం, ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా 5 మంది విద్యార్థులు సభ్యత్వం తీసుకొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పీవీ గురుస్వామి, 20మంది విద్యార్థులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎస్ఐ కే.కమలాకర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎస్ఐ కే.కమలాకర్ ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత అధ్యక్షత వహించారు. ఈ క్రికెట్ పోటీలు టిడిపి యువ నాయకుడు బేతపూడి రామారావు ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తా చాటాలన్నారు. ఇలాంటి ఆటలపోటీలలోనే యువతలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయవచ్చు అన్నారు. ఐపీఎల్‌లోను హై స్కూల్ స్థాయి యువకులు తమ సత్తా చాటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మొదటి బహుమతి బేతపూడి రామారావు 25,116, ద్వితీయ బహుమతి ముండ్లమూరు మాజీ సర్పంచి మేదరమెట్ల వెంకటరావు, మేదరమెట్ల అచ్చయ్య,15,116, తృతీయ బహుమతి ఆనెం నాగేశ్వరరావు 10,116 బహుమతి ప్రకటించారు. టెన్నిస్ బాల్ స్పాన్సర్ మేదరమెట్ల వీరనారాయణ, టీ షర్ట్ల స్పాన్సర్ కుమ్మిత పేరారెడ్డి, టెంట్ హౌస్ స్పాన్సర్ వీరపనేని శీను, మైకు స్పాన్సర్ తాతపూడి పెద రోశయ్య, మ్యాన్ ఆఫ్ ది సీరిస్ స్పాన్సర్ గంధం జాకోబు, ప్రతిమ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ స్పాన్సర్ తాతపూడి ప్రవీణ్, వాటర్ స్పాన్సర్ తాతపూడి షాలెం రాజులు చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో రావూరి దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చిన రెవిన్యూ సంబంధించిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ పరిధిలో రైతుల నుంచి వచ్చిన అర్జీలను ప్రధాన కారణంగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వాటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గతంలో వచ్చిన అర్జీలను ఎన్ని పరిష్కరించారో వాటి వివరాలు తెలియజేయాలన్నారు. వీఆర్వోలు ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవ న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆర్ శ్రీకాంత్, ఎమ్మార్వై పివిఎస్ఆర్ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, జూనియర్అసిస్టెంట్ వాటుపల్లి కృష్ణ ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

రాయితీపై పశువుల దాన

విశాలాంధ్ర-ముండ్లమూరు : పశువుల రైతులకు రాయితీపై పశువుల దాన అందజేయనున్నట్లు పశువైద్యాధికారిని ఎం.విజయలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని పశువైద్యశాలకు పశువుల దాన 6500 కేజీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. పశువుల దాన 50 కేజీలు పూర్తి ధర1110 రూపాయలు కాగా రాయితీపై రైతు వాటాగా 555 రూపాయలు చెల్లించి తీసుకువెళ్లాలన్నారు. కావలసిన రైతులు ముళ్ళమూరు వైద్యశాలకు వచ్చి పశుదానాకు డబ్బులు చెల్లించి తీసుకు వెళ్లాలని ఆమె తెలిపారు.

ఉచిత వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : స్థానిక గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణ తరగతులలో భాగముగా సోమవారం విద్యార్థిని విద్యార్థులకు ముందుగా వేసవి శిక్షణ తరగతులో భాగంగా విద్యార్థి విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించడమైనది. తదుపరి ఫ్యాకల్టీ బి.ఆదిలక్ష్మి విద్యార్థిని విద్యార్థులకు బోర్డు మీద డ్రాయింగ్ గీపించడం జరిగినది. తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు చెస్ ఆడించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని యు గ్రంథ పాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. విద్యార్థిని విద్యార్థులకు ఇంకా ఎక్కువ మంది పాల్గొని వేసవి శిక్షణ తరగతులలో ఫ్యాకల్టీ టీచర్స్ నేర్పిన్నటువంటి వాటిని నేర్చుకొని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోగలరని గ్రంథ పాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.

డ్రోన్ కెమెరాలతో నేరాలపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : తర్లుపాడు పీఎస్ పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు తర్లుపాడు మండలం,గ్రామానికి చెందిన బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగి చేస్తున్న వెలుగు కాశీరావు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ దామోదర్‌కి అత్యాధునిక సాంకేతికతతో కూడిన అడ్వాన్స్ టెక్నాలజీతో కూడిన డిజెఐ ఎిఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందచేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్న ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో భాగస్వామ్యం చెందటం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను తర్లుపాడు పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్ కెమెరా ద్వారా లా అండ్ ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, ముఖ్యమైన కేసుల్లో క్రైమ్ సీన్ మానిటరింగ్ ద్వారా నేర దృశ్యాలు సాక్ష్యాల సేకరణకు, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, విపత్తు సమయంలో రెస్క్యూ సహాయక చర్యలు, తప్పిపోయిన వ్యక్తులు/అనుమానితులను గుర్తించడం వంటి టార్గెట్ ట్రాకింగ్‌కు, తీర ప్రాంత గస్తీకి, ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలకు అవకాశం ఉన్న శివారు/నివాసిత ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడకు డ్రోన్లను పంపి నిఘా ఏర్పాటుచేశామన్నారు. పోలీసుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని మరియు తద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పోలీస్ సిఐ వెంకటేశ్వర్లు, తర్లుపాడు ఎస్సై బ్రహ్మ నాయుడు మరియు సిబ్బంది ఉన్నారు.

గ్రామ అభివృద్ధికి సీపీఐ కృషి చేయాలి

శ్రీనివాస్ రామయ్య

విశాలాంధ్ర-త్రిపురాంతకం : గ్రామ అభివృద్ధికి నూతనంగా ఏర్పడిన శాఖ కృషి చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్, మండల కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు. త్రిపురాంతకం మండలంలోని మేడపి గ్రామంలో సీపీఐ శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్లో వున్నా సీపీఐ జండాను పలుకురి రామయ్య ఎగురవేయగ, ఏఐటియుసి జండాని మల్లికార్జున ఎగురవేశారు. అనంతరం గత మూడు సంవత్సరాలుగా మేడపి శాఖలో జరిగిన శాఖ పనితీరును నియోజక వర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్, మండల కార్యదర్శి బాణాల రామయ్య పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిషత్‌లో జరుగు మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు. నూతంగా ఏర్పడిన కమిటీ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.నూతన కమిటీ కార్యదర్శి తాల్లూరి లింగేశ్వరావు, యువజన నాయకుడిగా శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, నాగేశ్వరావు,మరికొందరు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయం

ఎమ్మెల్యే అశోక్ రెడ్డిచే వ్యవసాయ పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయమని, తొలకరి చినుకులు పడగానే ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో సోమవారం మధ్యాహ్నం రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్ రెడ్డి రైతులకు తీపి కబురు చెప్పారు. పెట్టుబడి సహాయం కింద తొలకరి చినుకులు పడగానే రూ.7 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తర్వాత రెండు విడతల్లో 7వేలు, 6 వేలు రైతులకు అందిస్తుందని వెల్లడించారు. అడపాదడపా కొంతమందికి ఇచ్చి వారి వ్యక్తిగత మీడియాలో ఆర్భాటంగా ప్రచారం చేశారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపారెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, మరియు గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, గిద్దలూరు అగ్రికల్చర్ ఏడి బాలాజీ నాయక్, మండల ఏవోలు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రా రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, కేతం శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, బోనేని వెంకటేశ్వర్లు, సొరెడ్డి మోహన్ రెడ్డి, మరియు పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో స్టాల్స్ నిర్వహణకు వేలంపాట

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని వరహాల నరసింహ స్వామి దేవ స్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల నుండి జూన్ నెల 6 తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగు ప్రత్యేక పూజలు బ్రహ్మోత్సవాల కొరకు భక్తుల నుండి బహిరంగం వేలం ద్వారా వివిధ విభాగాల నిర్దేశిత ఐటమ్‌లకు సోమవారం వేలం పాట ఆలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణవేణి నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో పలు రకాల అమ్మకాలపై కొబ్బరి కాయల అమ్మకాలు, కొబ్బరి చిప్పల జమ చేసుకోవడం, ప్రసాదం దేవాలయ ప్రాంగణంలో లడ్డు, కలకండ అమ్మకాలకు సుమారు మూడున్నర లక్షల మేరకు పాట పాడారు. భక్తులకు వినోదం కింద జెయింట్ వీల్, రంగుల రాట్నం నిర్వహించు కునేందుకు 12 లక్షలకు పైగా పాట పోయింది. మొత్తం 15.63 లక్షలు పాటదారుల నుండి రావడం జరిగింది. పాట దారులు పాటలో పాల్గొనక పోవడంతో శీతల పానీయాలు, ఐస్ క్రీంల అమ్మకాల హక్కు కొరకు పాటను వాయిదా వేశారు. వేలం పాట నిర్వహణ గురించి సింగరాయకొండలో దండోరా వేసి మీడియాలో ప్రకటనలు ఇవ్వడం కరపత్రాల ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ వేలం పాట నిర్వహణని కందుకూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సత్యనారాయణ పర్యవేక్షించారు. వీటి తోపాటు జూన్ 6 నుండి 16 తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల తోపాటుగా 2025 ఏప్రిల్ 1 నుండి 2026 మే 31 వరకు దేవస్థానానికి అవసరమైన, కిరాణా సామాన్లు, పుష్పములు, పూల మాలలు,తులసి వస్త్రములు, వాటర్, విద్యుత్ పరికరాలు, వాటర్ గూడ్స్ సరఫరా చేసేందుకు సీల్డ్ టెండర్ల ద్వారా ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగింది.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : వేసవికాలం దృష్ట్యా నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని ప్రజలు నీటికి ఇబ్బందులు పడకుండా నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు ముందస్తు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా నిజాంపట్నం పంచాయతీలోని దర్వేష్‌పాలెం వద్ద ఉన్న రెండు పెద్ద గుండం చెరువులకు మోటార్లను ఏర్పాటు చేసి నీటిని నింపుతున్నారు.ఆ చెరువులు నీటితో నిండుకుండల్లా తలపిస్తున్నాయి.వేసవిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు సూచించారు.

248 మందికి ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - చీరాల : స్థానిక హరిప్రసాద్ నగర్‌లోని ఆర్కె ఓరియంటల్ హైస్కూల్‌లో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్,రెడ్డి జన సేవా సంఘం చీరాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు గోపివర్మ,రంగనాథ్ రెడ్డి,లతాశ్రీ,సజన,నిరుపమలు పాల్గొన్నారు.క్యాంపు హాజరైన 248 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జనసేవా సంఘం ఆరే గిరిధర్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,జయభారత్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, బ్రహ్మారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,రాజేష్,శ్యామ్,మధు,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

'తాండ్ర'కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కర్లపాలెం : రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తాండ్రకు సాంబశివరావుకు కర్లపాలెం-2 ఎంపీటీసీ సభ్యులు షేక్ ఆసిఫ్,చింతాయపాలెం ఎంపీటీసీ సభ్యులు రాతంశెట్టి లక్ష్మణలు శుభాకాంక్షలు తెలిపారు.సమర్థవంతమైన ప్రజాప్రతినిధిగా మండల,నియోజకవర్గ స్థాయిల్లో రాణిస్తూ ఏకంగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికే అధ్యక్షులుగా విజయం సాధించటం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు యొక్క గొప్పతనమని ఎంపీటీసీలు కొనియాడారు. కష్టాలకు ఎదురొడ్డి నిలబడగలిగి,అన్యాయాలను అక్రమాలను ప్రశ్నించే నేటి తరం గొంతుక తాండ్ర అన్నారు.మాతోటి సాటి ఎంపీటీసీగా కొనసాగుతూ,మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తాండ్ర సాంబశివరావు ఎన్నుకోబడటం సంతోషదాయకం అన్నారు.ఈ సందర్భంగా దుశ్శాలువాతోను పూల మాలలతోనూ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంపీటీసీలు ఆసిఫ్,లక్ష్మణలకు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు.

యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని 5 వార్డు సచివాలయంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరమ్మ (27)సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కోటేశ్వరమ్మ పని ఒత్తిడి కారణంగా చనిపోతున్నట్లు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నట్లు నోట్‌లో పేర్కొంది.తల్లి దండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సీఐ మల్లికార్జునరావు తెలిపారు.

కార్మికుల కనీస వేతనం పెంచాలి

ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు

విశాలాంధ్ర - రేపల్లె : దేశంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.35 వేలకు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ. 35 వేలుకు పెంచాలని కనీస వేతన బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ జాతీయ సమితి ఇచ్చిన దేశ వ్యాప్త ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రేపల్లె ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ

వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు దయనీయ పరిస్థితిలో బతుకు సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారత అత్యున్నత న్యాయస్థానం కనీస వేతనం రూ.26 వేలుగా ఉండాలని దశాబ్దం క్రితం ప్రకటించిన అమలు చేయడంలో నేటికి పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆరోపించారు.సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయన్నారు.కార్మికుల పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకుని వచ్చి కార్మికులను కట్టు బానిసలను చేయడంతో పాటు ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు చేస్తుందని ఆయన విమర్శించారు. కార్మిక ప్రయోజనాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు,ఉద్యోగులు,మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.ధర్నా అనంతరం ఆర్డీఓ ఎన్.రామలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.కుసుమ కుమారి, సిరంశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, ముత్యాల వెంకటేశ్వర్లు, రమణ,దుర్గారావు కుమారి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటితో అనారోగ్యం

కలుషిత నీటిని స్ట్రయిట్ కట్ కాలువలో కలవనీయకుండ చూడాలని వినతి

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడుని,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్‌ని మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఆధ్వర్యంలో నాయకులు, రైతులు చీరాల పురపాలక సంఘం పరిధిలోని మురుగునీరు సమస్య గురించి వారి కార్యాల యాలలో కలిశారు.ఈ సందర్భంగా పాలేటి రామారావు మాట్లాడుతూ చీరాల పురపాలక సంఘం లోని మురుగునీరు, డయ్యింగ్ ల నుండి వచ్చే వ్యర్థాలు చీరాల దండుబాట మీదుగా విజయనగర్ కాలనీ వద్ద ఈపురుపాలెం స్ట్రయిట్ కట్‌లో కలుస్తున్నాయని తెలిపారు. మురుగునీరు కలవడంతో రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ మీద అక్కాయపాలెం,గవినివారిపాలెం ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని,వీటి ద్వారా సుమారు గా పదివేల ఎకరాలు సాగు చేస్తారన్నారు .స్ట్రయిట్ కట్‌లో మురుగునీరు,వ్యర్థాలు కలవటం వల్ల పిట్టువారి పాలెం, పచ్చమొగిలి, విజయ లక్ష్మీపురం,గవినివారిపాలెం, కొత్త వాడరేవు, బుర్లవారి పాలెం,వాకావారిపాలెం,కొత్తపేట,పాపాయిపాలెం,చల్లారెడ్డిపాలెం గ్రామాల పొలాలు పాడవుతున్నాయని తెలిపారు. తాగునీరు కూడా కలుషితమయ్యే పశువులు తాగటానికి కూడా ఉపయోగపడటం లేదన్నారు. కలుషిత నీరు తాగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.చీరాల పురపాలక సంఘం పరిధిలోని మురుగు నీరు,వ్యర్థపదార్థాలు కలవనీయకుండా చూడాలని అధికారులను కోరారు.చర్యలు తీసుకోకుంటే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ధర్నా

విశాలాంధ్ర - అద్దంకి : తమ సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అమర్తపూడి శేఖర్‌బాబు మాట్లాడు

తూ ప్రైమరీ విద్యకు గొడ్డలి పెట్టుగా ఉన్న 117 జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు.రాష్ట్రమంతటా ఏక రీతి పదోన్నతులు చేపట్టాలన్నారు.పాఠశాలల్లో మాతృభాషలో విద్యాబోధన,తెలుగు,ఇంగ్లీష్ మీడియంలకు వేరువేరుగా సెక్షన్లు నిర్వహించాలన్నారు.12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు ఏర్పాటుచేసి ఐఆర్ ప్రకటన చేయాలన్నారు. 11వ పిఆర్సి బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు.సమస్యపై వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీచరణ్‌కు అందజేశారు. యూనియన్ నాయకులు రామయ్య,మల్లాది నాగరాజు,రమేష్‌బాబు, చెంచు రామారావు, నరసింహారావు పాల్గొన్నారు.

వేద పరీక్షల నిర్వహణ హర్షనీయం

హైకోర్టు జడ్జి డాక్టర్ వై. లక్ష్మణరావు

విశాలాంధ్ర-కొల్లూరు : వేద పరీక్షలను శతాబ్దానికి పైబడి 101 ఏళ్లగా నిర్వహించడం హర్షనీయమని హైకోర్టు జడ్జి డాక్టర్ వై. లక్ష్మణరావు అన్నారు. సోమవారం రాత్రి ఆయన కొల్లూరు లో నిర్వహించిన వేద పండితుల సన్మాన సభ, పరీక్షల్లో ఉత్తీర్ణులైన వేద విద్యార్థులకు జయ పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేదాల సారాంశాన్ని విద్యార్థులకు బోధించి సమాజంలో భారతీయ సంస్కృతిని ఇనుమడింపజేస్తున్న వేద పండితులు అభినందనీయులన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు.

శోభాయమానంగా బగలాముఖి జయంతి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీబగలాముఖి అమ్మవారి ఆలయంలో జయంతి మహోత్సవములు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా అమ్మవారికి 108 కలశములతో వివిధ సుగంధ ద్రవ్యములతో మహిళలచే సామూహిక అభిషేక కార్యక్రమం చేశారు.అమ్మవారికి నిజరూప బగలాముఖి అలంకారము జరుపబడి హారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వినియోగములు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన తెల్లబాటి శ్రీనివాసరావు కనకదుర్గ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.వచ్చిన భక్తులకు అన్నప్రసాద వినియోగములు జరిగాయని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహామూర్తి సోమవారం తెలిపారు.

స్టాక్ పాయింట్లకు చేరిన పాఠ్యపుస్తకాలు

విశాలాంధ్ర - యద్దనపూడి : వేసవి సెలవులు ముగిసి జూన్‌లో పాఠశాలలు తెరిచిన రోజే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల చేతికి ఉచిత పాఠ్య పుస్తకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగానే తొలి విడతగా ఆర్టీసీ కార్గో వాహనాల్లో పాఠ్యపుస్తకాలు మండల స్టాక్ పాయింట్లకు చేరుకున్నాయి. మండల స్టాక్ పాయింట్ల నుండి జూన్ మొదటివారం నాటికి పాఠశాలలకు చేరుస్తామని ఎంఈఓ చిలుకూరి గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త విద్యాసంవత్సరంలో నాణ్యమైన విద్యా సామాగ్రి విద్యార్థులకు అందించాలనే కృత నిశ్చయంతో, పక్కా ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గతంలో పాఠశాల విద్యార్థులకు అందించే కిట్లకు కూడా నాయకులు తమ పేర్లు తగిలించుకోగా, ఆ పద్ధతిని వ్యతిరేకించిన కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో అమలయ్యే పలు పథకాలకు మహనీయులు, ప్రముఖుల పేర్లు పెట్టడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో తొలిసారిగా 2025-26 విద్యా సంవత్సరానికి గాను జూన్ నెలలో పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, నిఘంటువు, 3 జతల ఏకరూప దుస్తులు, బ్యాగ్, బూట్లు, సాక్స్, బెల్టులు తదితర వస్తువులతో కూడిన కిట్లను తొలిసారిగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సంవత్సరం నూతన పాఠ్యపుస్తకాలను రాజకీయ నాయకులు చిత్రాలు లేకుండా, విద్యార్థులలో ఆలోచనను, ఆసక్తిని రేకెత్తించే అంశాలతో, ఆకర్షణీయంగా ముద్రించడం విశేషం. తొలివిడతగా పాఠ్య పుస్తకాలు, బెల్టులు ఇప్పటికే మండల కేంద్రానికి చేరాయి.

పాఠశాల సంచి బరువు తగ్గిందోచ్ : ఉన్నత విద్యావంతుడయిన విద్యా మంత్రి పాఠశాల విద్యను గాడిన పెట్టడానికి అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠ్యపుస్తకాలు బరువు తగ్గించి విషయ నాణ్యత పెంచాలని అధికారులకు చేసిన సూచనల మేరకు నూతన పాఠ్యపుస్తకాలు రూపొందించారు. 1,2 తరగతుల విద్యార్థులకు మొదటి సెమిష్టరుకు రెండు పుస్తకాలు, రెండవ సెమిష్టరుకు 2 పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. 3,4,5 తరగతుల వారికి మొదటి సెమిస్టర్‌కు 4 పుస్తకాలు, రెండవ సెమిస్టర్‌కు 4 పుస్తకాలు అందించనున్నారు. డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు అన్ని విషయాలకు సంబంధించిన విజ్ఞానాన్ని విపులంగా అందించనున్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే అన్ని పాఠశాలలకు నెట్ సౌఖర్యం కల్పించారు. విద్యా సంస్కరణల్లో భాగంగా విద్యార్థులకు పాఠశాల సంచి బరువు తగ్గించడం అనేది అన్ని విధాలుగా సానుకూలమైన శుభపరిణామని ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాసరావు అన్నారు. వైద్య నిపుణులు కూడా చిన్న పిల్లలకు అధిక బరువుతో కూడిన పుస్తకాల సంచితో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. విద్యాశాఖ ప్రాథమిక, ఉన్నత విద్యారంగంలో తీసుకు వస్తున్న పలు సంస్కరణలు విద్యావేత్తలు, ఉపాధ్యాయుల ప్రశంసలందు కుంటున్నారు. ఈ సంస్కరణల ద్వారా రాబోయే సంవత్సరాల్లో మంచి ఫలితాలు ఆవిష్కృతమవుతాయన్నారు.

ముఖ్యమంత్రి సూచనలలో విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ని దేశంలో ప్రథమంగా నిలిపే ప్రయత్నాలు జరుగుతోందని తెలిపారు.

నిత్యవసరాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : పాత మంగళగిరికి చెందిన షేక్ రిహాన్ అనుకోని పరిస్థితులలో బాణాసంచా పేలి 80 శాతం వంకు ఒళ్లంతా కాలిపోయి కన్ను ఇన్ఫెక్షన్ అయ్యి బాబు అనారోగ్యం వలన తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని విజయ హెల్త్ కేర్ ట్రస్టు స్వాతి గౌడ్ సాయంతో నిత్యవసర సరుకులు అందజేశారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం 7వ రోజు సోమవారం కొనసాగింది. 18 మంది బాలబాలికలు పాల్గొని పుస్తక పఠనం చేశారు. అనంతరం ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే చదువుతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అందుకు లైబ్రరీలు ఎంతగానో దోహదం చేస్తాయని చెప్పారు. సంతమాగులూరు పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులను వారి తల్లిదండ్రులు విజ్ఞాన శిబిరానికి పంపించాలని ఆయన కోరారు.

భట్టిప్రోలు బౌద్ధ స్థూపం అభివృద్ధికి

సత్వరమే నివేదికలు అందజేయండి

రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి

విశాలాంధ్ర - రేపల్లె : భారతదేశంలోని అతి పురాతనమైన విశిష్టమైన ప్రాధాన్యతను సంతరించుకున్న భట్టిప్రోలు బౌద్ధ స్థూపమును అభివృద్ధి చేయాలని, బౌద్ధ క్షేత్రం ప్రాంగణంలో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి విదేశాల నుంచి విచ్చే బౌద్ధ భిక్షువులు నివసించేందుకు నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాలును పూర్తి చేసి దానిపైన 50 అడుగుల బుద్ధ విగ్రహాన్ని నిర్మించాలని, ఆ ప్రాంతంలో ఉన్న చెరువును అభివృద్ధి చేసి బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భట్టిప్రోలు ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని గత సోమవారం స్పందనలో బాపట్ల జిల్లా కలెక్టర్ జి వెంకట మురళిని జై భీమ్ రావ్ భారత పార్టీ నాయకులు బుద్ధిష్టు సంఘాలు కోరారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మే 12న బౌద్ధ క్షేత్ర ప్రాంతంలో బుద్ధ జయంతి నిర్వహించడానికి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పైన రేపల్లె ఆర్డిఓ జిల్లా పంచాయతీ అధికారి జిల్లా టూరిజం ఆఫీసర్ పంచాయతీరాజ్ అధికారులు స్వయంగా పరిశీలించి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి పైన నివేదికలు అందించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం అధికారులు బౌద్ధ క్షేత్రంలో పర్యటించి దళిత ప్రజా సంఘాలు బుద్ధిష్టు సంఘాల నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు 2016 లో నాటి శాసనసభ్యులుగా ఉన్న నక్కా ఆనందబాబు భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం అభివృద్ధికి 80 లక్షల నిధులతో పర్యాటకంగా మార్చడానికి ప్రణాళికను తయారు చేయించి తొలివిడతగా 20 లక్షల నిధులతో బౌద్ధ స్థూపం ఆకృతిని నిర్మాణం చేసి క్షేత్రం చుట్టూ కంచెను ఏర్పాటు చేశారని కమ్యూనిటీ హాలును కూడా నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ తర్వాత అధికార మార్పిడి జరగడం వల్ల బౌద్ధ క్షేత్ర పనులు నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా బాపట్ల జిల్లాలో పురాతనమైనటువంటి బౌద్ధ క్షేత్రం ను అభివృద్ధి చేసి పర్యాటకంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కలెక్టర్‌తో మాట్లాడి బుద్ధ జయంతి వేడుకలు నిర్వహణపై ప్రకటన చేస్తామని రేపల్లె ఆర్డీవో ప్రజా సంఘాలకు తెలియజేశారు. టూరిజం పంచాయతీరాజ్ అధికారులు జిల్లా పంచాయతీ శాఖ అధికారులు మండల తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారి తగిన నివేదికలు క్షేత్రం అభివృద్ధిపై సత్రమే జిల్లా కలెక్టర్ గారికి అందించాలని ఆర్డీవో రామలక్ష్మి ప్రజాసంఘాల సమక్షంలో వారికి తెలియజేశారు. కార్యక్రమంలో ది ఆదిఆంధ్ర నవ బుద్ధిష్ట్ సొసైటీ అధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ సొసైటీ ఉపాధ్యక్షులు-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి నీలా జోజీబాబు, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షులు న్యాయవాది దారం సాంబశివరావు, అఖిలభారత దళిత గిరిజన సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు యన్నం సురేష్, జై భీమ్ రక్షణ సేన అధ్యక్షులు పేర్లి మోజస్, న్యాయవాది కొనకాల ప్రసాద్, బాపట్ల జిల్లా దళిత నాయకులు కొచ్చర్ల వినయ్ రాజు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు జడ రవీంద్ర బాబు, తురిమెళ్ళ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రెండు ప్రమాదాలలో ఇద్దరు గాయపడ్డారు. వివరాలు ఇ లా ఉన్నాయి. మండలంలోని నాగరాజు పల్లి గ్రామానికి చెందిన వడ్లమూడి కాలేషా బైకుపై మార్టూరు నుండి చిలకలూరిపేట వైపు వెళుతుండగా రాజుపాలెం సమీపంలోని ఎలవర్తి కోల్డ్ స్టోరేజ్ ఎదురు గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో గాయపడిన కాలేషాను స్థానిక 108 సిబ్బంది చిలకలూరిపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

- దర్శి సమీపంలో : జె.పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన కామేపల్లి జయకృష్ణ స్కూటీపై కోనంకి నుండి మార్టూరు వైపు వెళుతున్నాడు. ఇసుక దర్శి సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద వాహనం అదుపుతప్పి జయకృష్ణ రహదారిపై పడి గాయపడ్డాడు. తలకు గాయమైన జయ కృష్ణను హైవే అంబులెన్స్ సిబ్బంది మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎస్సైను కలసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చందోలు ఎస్సై వెంకట శివకుమార్‌ను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో టీడీపీ మండల నాయకులు వెంకటపతి రాజు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి తదితర టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి స్వీట్లు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఎస్ఐ ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బర్మా జాన్ బాబు, బర్మా శామ్యూల్, బర్మా చంటిబాబు, బర్మా బుల్లయ్య, చందోలు రవి, వడ్లమూడి పండు బాబు, మాట్లాపూడి నిఖిల్, చందోలు జగ్జీవన్ రావు పాల్గొన్నారు.

గుర్రాల కాలనీలో వివాదం..ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని గుర్రాల కాలనీలో సోమవారం కొట్లాట జరిగి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కొట్లాటలో గాయపడిన బాధితుడు గాలేటి నాగరాజు తెలిపిన వివరాల మేరకు కాలనీలో ఓ తగాదా విషయంలో మధ్య వర్తిత్వంగా పోయినందుకు తనపై పాత కక్షలు పెట్టుకొని నలుగురు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. గాయపడిన నాగరాజు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సిఐ సుబ్బరాజు ఆసుపత్రిలో బాధితుడు నాగరాజును దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తండ్రిపై కుమారుడు దాడి

విశాలాంధ్ర - అద్దంకి : తండ్రిపై కన్న కొడుకు దాడి చేసి గాయపరిచిన సంఘటన పట్టణంలోని ఎన్టీఆర్ నగర్లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం తన కుమారుడు ఆంజనేయులు గత కొద్దిరో జులుగా భార్య పిల్లల్ని వదిలేసి వేరొకరితో ఉంటూ కుటుంబాన్ని వేధిస్తుండటంతో భరించలేక సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆంజనేయులపై కేసు పెట్టి నట్లు తెలిపారు. కేసు పెట్టామని కక్ష పెంచుకొని కర్రతో కొట్టిగాయపరిచినట్లు తెలిపారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు చీరాల పట్టణంలోని ఉడ్‌నగర్ కాపురస్థుడు **దేవభక్తుని వెంకట భరత్ కుమార్ గారి కుమారుడు సుధీష్ బాబు గారి** వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ చేయునది ఏమనగా నా క్లయింటు తనకు చెందిన **ది.16-8-1999వ తేదీన ద.నెం.1267 ఆఫ్ 1999గా** భట్టిప్రోలు రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు రిజిస్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజును జిరాక్సు నిమిత్తం తన ఇంటి నుండి చీరాలలోని గడియారస్తంభం వద్ద గల జిరాక్సు షాపు వద్దకు తన ద్విచక్ర వాహనంలో తీసుకుని వెళ్లుచుండగా **ది.30-4-2025వ తేదీన** పోయినది. సదరు దస్తావేజు గురించి ఎంత వెతికిననూ దొరకలేదు. కావున ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన ఎడల నాకు గాని, నా క్లయింటుకు గాని తెలియపరచ వలసినదిగా కోరడమైనది.

పుల్లెల హరిబాబు, బి.ఎ, ఎల్.ఎల్.బి., అడ్వకేటు, కొత్తపేట, చీరాల-**523157.**
సెల్: **9948320308**

గిద్దలూరులో డ్రంక్ అండ్ డ్రైవ్

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని వైఎస్ఆర్ సెంటర్లో గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి సరైన పత్రాలు ఉన్నాయి లేదా అని చెక్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుట నేరమని, దీంతోపాటు ప్రమాదాలు జరిగితే తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు మద్యం సేవించిన సమయంలో వాహనాలు నడపకుండా ఉండాలని, వాహనదారులను తప్పనిసరిగా తగు జాగ్రత్తలతో వాహనాలు నడపాలని ఆయన తెలియజేశారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-చీమకుర్తి : మారం చిన్నమ్మ ఆరవ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించిన మారం వెంకారెడ్డి. మారం వెంకారెడ్డి ఫౌండేషన్ ద్వారా మారం చిన్నమ్మకు ఘన నివాళులర్పించి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చీమకుర్తి మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి తల్లిగారైన మారం చిన్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. జవహర్, యువ పారిశ్రామికవేత్త గోపిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని వెయ్యి మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ మారం వెంకారెడ్డి లాంటి వ్యక్తిని కన్నా ఆమె చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారం వెంకట సుబ్బారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి,కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ ఆలపాటి నరసింహారావు, అశోక్ రెడ్డి, పేరం శ్రీనివాసరావు, చింతకింద అశోక్ కుమార్, కడప రామకృష్ణ,పోకూరి రామకృష్ణ రెడ్డి,పిన్నికి శ్రీనివాసరావు ఇస్తర్ల శంకర్,బత్తుల మల్లికార్జునరావు, దోమల పుల్లయ్య, చింతలపాలెం ఎలమంద బాబు, అంబటి వీరారెడ్డి, దుడ్డు మధుసూదన్ రెడ్డి,బడే దశరామిరెడ్డి, బకారత్నం బండ్ల కొండలరావు,మాజీ కౌన్సిలర్ కోట రాములు, ఆంజనేయులు, మాజీ వార్డు నెంబర్ పల్లెపు బాలయ్య,బొంత నాగయ్య ,బడే అంజిరెడ్డి,కృష్ణారెడ్డి, నారాయణ,చిరంజీవి, బాదం అంజిరెడ్డి, కందుకూరి సురేష్, పాటిబండ్ల బాబురావు, కడియ అంజయ్య, గంట్ల కోటి, రవీందర్ రెడ్డి,మారం వెంకారెడ్డి యూత్ ఫోర్స్ మరియు స్టాఫ్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మోదీ పర్యటన నిరాశ, నిరుత్సాహం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన నిరాశ, నిరుత్సాహాన్ని మిగిల్చిందని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. సోమవారం తాడేపల్లి సీపీఐ కార్యాలయం(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్)లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య మాట్లాడుతూ అమరావతికి నిధుల ప్రకటన లేకపోవడం ప్రజల్లో నిరుత్సాహాన్ని నింపిందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2105 అక్టోబర్ 22న ఇదే అమరావతికి తొలిసారి శంకుస్థాపనకు వచ్చినప్పుడు కనీసం మట్టి, నీళ్లు అయినా తెచ్చారని, ఈసారి అది కూడా లేదని కేవలం మాటలతో మెస్మరైజ్ చేయడానికే వచ్చినట్టుందని అన్నారు. సభలో ఒకరిపై ఒకరు పొగడ్తలు తప్ప రాష్ట్రానికి నిధులు ఇస్తామని చెప్పకపోవటం పవన్ కల్యాణ్ చేతిలో ఒక చాక్లెట్ పెట్టి వెళ్లారని విమర్శించారు. అమరావతిలో రైతులకు రిటర్న్ ప్లాట్స్ కేటాయించిన పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, మానికొండ డాంగే, బాషా, శ్యామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల పేరుతో భారీ స్కామ్

- కుట్టు మిషన్ ట్రైనింగ్ పేరుతో రూ. 245 కోట్లు స్వాహా
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు ఫైర్

విశాలాంధ్ర -ఒంగోలు: బీసీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారీ స్కాంకు పాల్పడినట్లు వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు ఆరోపించారు. స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొట్ల సుబ్బారావు మాట్లాడుతూ కుట్టు మిషన్ పంపిణీ మరియు ట్రైనింగ్ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 245 కోట్ల భారీ స్కాంకు పాల్పడిందని ధ్వజమెత్తారు. కొత్త రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది బీసీ లబ్ధిదారులు ఉండగా ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ. 23 వేలను కేటాయించిందన్నారు. కుట్టు మిషన్ కొనుగోలుకు రూ. 4300, ఒక వ్యక్తి ట్రైనింగ్ కు కాంట్రాక్ట్ అవుట్సోర్స్ కు ఇచ్చింది రూ. 3 వేలు, బీసీలకు కుట్టు మిషన్ మరియు శిక్షణ కయ్యే ఖర్చు రూ. 7వేల 300 కాగా లక్ష మందికి 73 కోట్లు అయ్యిందన్నారు. టెండర్ కాస్ట్ రూ. 230 కోట్లు కాగా ఒరిజినల్ ఖర్చు రూ. 73 కోట్లు అన్నారు. మొత్తం కుట్టుమిషన్ స్కాం రూ. 167 కోట్లు అన్నారు. ట్రైనింగ్ స్టార్ట్ అయిన 15 రోజులకు 33 శాతం పేమెంటు, స్టార్ట్ అయిన 30 రోజులకు 33శాతం పేమెంటు ఇవ్వాల్సి ఉందన్నారు. ట్రైనింగ్ స్టార్ట్ 50 రోజులకు 34 శాతం పేమెంట్ మొత్తం నూరు శాతం పేమెంట్ ఇవ్వవలసి ఉందన్నారు. అయితే 50 రోజులలోరూ. 2003 కోట్లు బిల్లు ఇవ్వవలసి ఉండగా అందులో రూ. 167 కోట్లు స్వాహా చేస్తున్నారన్నారు. త్వరలో కమ్మ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, కార్పొరేషన్, క్షత్రియ కార్పొరేషన్ లకు కలిపి మరో 50 వేల కుట్టు మిషన్ టెండర్లు సిద్ధం చేస్తున్నారన్నారు. ఇలా మరో రూ. 81.5 కోట్లు మాకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. మొత్తం స్కామ్ విలువ రూ. 244.50 కోట్లు అన్నారు. ఈ స్కామ్ లో అధికారులకు, సిబ్బందికి, సంబంధిత మంత్రికి, కాంట్రాక్టర్కు వాటాలు ఉన్నాయని ఆరోపించారు. ఇస్ క్యాంప్ పై వెంటనే ప్రభుత్వం నిగ్గు తేల్చాలని అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గోనుగుంట రజిని, కుట్టు బోయిన కోటి, పిగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రకృతి విపత్తుల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం, గాలి దుమారం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సోమవారం అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇలాంటి విపత్తుల సమయంలో గ్రామస్థాయి సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆమె స్పష్టం చేశారు. పిడుగుపాటుకు దారితీసే పరిస్థితులు, ఆయా సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. దప్పు చాటింపుతోపాటు ప్రసార మధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ మార్పులపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు వస్తున్న హెచ్చరికలను గమనించి ఆయా విషయాలను ప్రజలకు చేరవేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డి.ఆర్.ఓ.బి.చిన ఓబులేసు, జిల్లా కేంద్రం నుంచి అన్ని శాఖల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



ప్రతిభ విద్యార్థినికి సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండల ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు సూరే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణం చెందిన భవనాసి వెంకట రామాంజనేయులు కుమార్తె భవనాసి వెంకట సాయి మోహిత ఇటీవల ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర మూడవ ర్యాంక్ సాధించిన విషయము తెలుసుకొని గిద్దలూరు పట్టణము భవ నాసి వెంకట రామాంజనేయులు షాప్ జయ కృష్ణా ఎంటర్ ప్రైజ్లో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూరె నాగేశ్వరరావు సెక్రెటరీ సూరె రామచంద్రుడు కోశాధికారి ఆరవీటి చంద్రశేఖర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గర్రె పుల్లయ్య, కాకుమాను శ్రీనివాసులు, సూరె శ్రీనివాసులు బలుసు లక్ష్మయ్య,, చెక్కా సత్యనారాయణ తిరివిది శ్రీనివాసులు కొత్త నాగేశ్వరావు కొప్పరపు నాగేశ్వరరావు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సూరే నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సన్మానించడం వలన వారు మరిన్ని విజయాలు సాధించి తల్లి తండ్రులకు పుట్టిన వూరికి, చదివిన విద్యాసంస్థకు పేరు తీసుకురావడంలో మరింత ఆసక్తితో చదవాలని సూచించడం జరిగింది.

మట్టి నమూనా సేకరణపై అవగాహన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు గ్రామములో వ్యవసాయ శాఖ సిబ్బందికి, రైతులకు మట్టి నమూనా సేకరణ పై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి పి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా మూడు సంవత్సరములకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు. మట్టి పరీక్షల ఫలితాలు ప్రకారం మన భూమిలో సేంద్రీయ కర్బనము మరియు స్థూల పోషకాలు సూక్ష్మ పోషకాలు చౌడు లక్షణాల గురించి లవణ సూచిక గురించి తెలుసుకోవచ్చని తెలియజేశారు. రసాయన ఎరువులు మట్టి పరీక్ష ఫలితాలు ఆధారంగా వాడుకోవాలని అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడకూడదని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వము సూక్ష్మ పోషకాలు లోపాలు ఉన్న రైతులకు పూర్తి ఉచితంగా సూక్ష్మ పోషకాలు అందజేయనున్నట్లు తెలియజేశారు. మండలం నకు 2025-26 కి 1100 శాంపిల్స్ టార్గెట్ గా ఇచ్చినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా కారల్‌మార్క్స్ జయంతి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకాని సీపీఐ ఆధ్వర్యంలో కార్ల్‌మార్క్స్ 207వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కార్ల్‌మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థకి భిన్నమైన రీతిలో క్యాపిటల్ గ్రంధాన్ని రచించి ప్రపంచానికి అందించిన మహావ్యక్తి అని, ప్రపంచ దేశాలు ఆ గ్రంధాన్ని ఆచరిస్తూ ఆమోదయోగ్యమని తెలియజేస్తున్నాయన్నారు. సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, హుస్సేన్ పాల్గొన్నారు.

‘అనంతసాగర ప్రయాణం..నా జీవన ప్రస్థానం’ పుస్తకం ఆవిష్కరణ

- ◆ మేదరమెట్ల సిఐ డి.మల్లికార్జునరావు ఆవిష్కరణ
- ◆ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అదృష్టం
- ◆ హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్
- ◆ జస్టిస్ ఎంజి ప్రియదర్శిని ఈ పుస్తకం అంకితం

విశాలాంధ్ర - కొరిశపాడు : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని మరణం న్యాయవ్యవస్థకు పేద ప్రజలకు తీరని లోటు అని అద్దంకి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మల్లికార్జునరావు పేర్కొన్నారు.సోమవారం మేదరమెట్ల హెల్ప్ టిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీ సాగర్ యొక్క సమాజ సేవలో 25 సంవత్సరాలలో తాను చేసిన సేవా కార్యక్రమాలు యొక్క పుస్తక రూపంలో అనంత సాగర ప్రయాణం నా జీవన ప్రస్థానం పుస్తక ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా సర్కిల్ ఇనిస్పెక్టర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగర్ సమాజ సేవలో రెండు దశాబ్దాలు పైగా జిల్లా న్యాయ సేవ అధికారిక సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో మానవ అక్రమ రవాణా బాల్యవివాహాల నిర్మూలన హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల,బాలకార్మికుల నిర్మూలన, దివ్యాంగుల,మానసిక దివ్యాంగుల ఇలా సమాజంలో పలు రుగ్మతలు ఎదుర్కొంటున్న మహిళలను బాధితులను గుర్తించి వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లా జడ్జిగా 2016 నుండి 19 వరకు పనిచేసిన కాలంలో ప్రోత్సహించి మౌలిక వసతులు విద్యా వైద్యం,అనేక మౌలిక వసతులు దూరంగా ఉన్నటు వంటి అటవీగిరిజన ప్రాంతాల్లో గిరిజన సమస్యలు తెలుసుకుని వారికి పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కలిగించడంలో కీర్తిశేషులు జస్టిస్ ప్రియదర్శిని ఎంతో కృషి చేశారని ఆమె సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేని బీవీ సాగర్‌గా నాకు రెండుసార్లు జాతీయస్థాయిలో గుర్తింపు రావడానికి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌వి ఎస్ రామ్మోహన్ జస్టిస్ ప్రియదర్శిని నా కుటుంబ సభ్యులు పాత్ర చాలా కీలకమైందన్నారు. అనంతసాగర ప్రయాణం..నా జీవన ప్రస్థానం అనే పుస్తక కీర్తిశేషులు జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని అంకితం చేస్తున్నానని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ డి.సి హెచ్.కోటేశ్వరావు ఎం.ఈఏటి.అనిల్ మార్టూరు,అద్దంకి నాగులప్పలపాడు కొరిశపాడు మండలాల ఔట్రీచ్ వర్కర్లు కె. దుర్గా ఎం.మల్లేశ్వరి, కృష్ణవేణి భవాని,లక్ష్మీ,ఏ.ఎన్.ఎం రాద్దమ్మ,పి.ఈలు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు విశ్వబ్రాహ్మణ సంఘం ప్రోత్సాహకాలు :చెన్నుపల్లి

విశాలాంధ్ర - జె.పంగులూరు : ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివి 500 మార్కులు ,ప్రైవేట్ స్కూల్లో చదివి 550 మార్కులు, ఇంటర్మీడియట్ ప్రభుత్వం కాలేజీలో 850మార్కులు,ప్రైవేట్ కాలేజీలో 900 మార్కులు సాధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందచేస్తామని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తెలిపారు. విద్యార్థులు ఈ నెల 7తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు విద్యా అభివృద్ధి కమిటీ చైర్మన్ అద్దంకి అజయ్ కుమార్ 9949944812కు సంప్రదించాలని తెలిపారు. పంగులూరు మండలంలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ అవగాహన కల్పించామని జె.పంగులూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు చేబ్రోలు రవిచంద్రాచారి పంగులూరు తెలిపారు.

ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వేసవి సమయంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేయడం సంతోషనీయమని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులను సమగ్ర శిక్ష అభియాన్ బాపట్ల జిల్లా డైరెక్టర్ నాగిరెడ్డి అభినందించారు.బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఏర్పాటు చేసే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఫిర్యాదులు చేయడానికి జిల్లా నలుమూలల నుండినుంచి వచ్చే ప్రజలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా డైరెక్టర్ నాగిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసికట్టుగా అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,కోశాధికారి జోగి సువర్ణ రాజు,సభ్యులు బొగ్గవరపు శివ,భీమ కోటేశ్వరరావు,చదలవాడ శ్రీకృష్ణ,విన్నకోట శ్రీనివాసరావు,పులిపాటి రాజు,తన్నీరు గోపి,ఆత్మకూరు నరేష్,నరాలశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

‘ఇంకొల్లు’కు జాతీయ పూర్ణకుంభం పురస్కారం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇంకొల్లు రంగారావుకు జాతీయ పూర్ణకుంభం పురస్కారం లభించింది.తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ విశాఖపట్నం వారు ఏప్రిల్ ఒకటో తేదీన కాలోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సంయుక్తంగా నిర్వహించిన తెలుగు ఉగాది పురస్కార సాంస్కృతిక ఉత్సవాలలో ఈ అవార్డును ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కందర్ప విశ్వనాథ్ మాట్లాడుతూ దేశానికైనా,సమాజానికైనా సంస్కృతి ఆధారమన్నారు.గౌరవ అతిథిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ భాస్కరభట్ల సత్య ప్రసాద్ శర్మ మాట్లాడుతూ అన్ని కళల సమాహారమే తెలుగు అన్నారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ తెలుగు భాష కన్నతల్లి లాంటిదని,పరభాషలను గౌరవిస్తూ మన భాష అభివృద్ధికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు.తెలుగు వెలుగు పురస్కారాల నిర్వహణ కమిటీ అధ్యక్షులు లాభాల దుర్గాప్రసాద్ కమిటీ నిర్వాహకులు బ్రహ్మశ్రీ రాజకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అవార్డు పొందిన రంగారావును కాటూరి నాగేశ్వరరావు,కోటేశ్వరరావు మండల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. అర్జీదారుల సమస్యలను కులంకషంగా విని వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు.చట్ట పరిధిలో విచారించి అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాలు,అత్తారింటి వేధింపులు,భూ వివాదాలు పలు సమస్యల పరిష్కారం కోసం 51 మంది ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర, పిజిఆర్ఎస్ సెల్ ఎస్సై, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వం రైతులుకు గిట్టుబాటు ధర కల్పించి పండించిన ధాన్యాన్ని రంగు మారిన తడిసిన ప్రభుత్వం కొనుగోలు చేయాలని బాపట్ల మాజీ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ని కలిసి రైతులకు ఆదుకోవాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆర్బీకేల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రంగు మారిన తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతుకు అండదండగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండలం ఎంపీపీ,వైస్ ఎంపీపీ పంచాయతీ సర్పంచ్లు,ఎంపీటీసీలు,వార్డుమెంబర్లు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - ఒంగోలు: ఆసరా కేంద్రం వారు నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ తీసుకుంటున్న 9,10 తరగతుల విద్యార్థులకు దుగ్గిరాల శ్రీనివాస్, పొత్తూరి పేరయ్య సుబ్బమ్మ తన తండ్రి దుగ్గిరాల బాలయ్య జ్ఞాపకార్థం నోట్ పుస్తకాలను అందచేశారు. వృద్ధాశ్రమంలో ఉంటున్న ఎంజి సుందర్‌రావు నోట్ పుస్తకాలను,ఆసరా సభ్యులు ముప్పరాజు అన్నపూర్ణ విద్యార్థినులకు పుస్తకాలను బహుకరించారు. ఆసరా సహాయ కార్యదర్శి ఎం సి వెంకటేశ్వర్లు. వృద్ధాశ్రమ వాసి సుబ్బారావు .క్లాసులు తీసుకుంటున్న ఆదినారాయణ రావు.చంద్రమౌళి పాల్గొన్నారు.ఐదు రోజులుగా నడుస్తున్న ఈ కోచింగ్ సెంటర్‌లో 50 మంది విద్యార్థులకు పాల్గొన్నారు. దుగ్గిరాల శ్రీనివాస్‌కు ఆస్రా సహాయ కార్యదర్శి ఎంసి వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కర్లపాలెం : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని యాజలి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కర్లపాలెం ఎస్సై రవీంద్ర తెలిపిన వివరాలు మేరకు పిట్టలవానిపాలెం మండలం అలాకాపురం గ్రామానికి చెందిన కుసుంపూడి నాగ మురళీ మోహనరాజు కర్లపాలెం వైపు బైకుపై వస్తుండగా యాజలి గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద కర్లపాలెం వైపు నుండి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం బైకును ఢీకొట్టడం వలన వలన తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వాకర్స్ అసోసియేషన్ చేయూత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఎన్.ఆర్.అండ్.పీ.ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా నవ్వుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గోలి మల్లిఖార్జునుడు, ముంగిర శ్రీనివాసరావుల ఆర్థిక సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంనకు రూ. 4200 లు,కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి ఒక బస్తా బియ్యం అందించారు.హైస్కూల్ మైదానంలో వేసవి దృష్ట్యా వాకర్స్,క్రీడాకారుల దాహం తీర్చడానికి మంచినీటి క్యాన్లు ఏర్పాటు చేశారు.సభ్యులకు పండ్లు,స్నాక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ల గురుప్రసాద్,గ్రంధి నారాయణమూర్తి,వీరాంజనేయులు,శీరాం రమేష్, పూర్ణచంద్రరావు,డివి సురేష్, రమేష్, కృష్ణ,వాకింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.